వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: పక్క రాష్ట్రం తెలంగాణలో వీఆర్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేసినట్లే మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలని అనకాపల్లి జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు కుంచెల రవికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని వీఆర్ఏలు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. రవికుమార్ మాట్లాడుతూ నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని, వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు ఎన్.పోలీస్, మండల వీఆర్ఏల సంఘం కార్యదర్శి కెల్ల అంజి, ఉపాధ్యక్షులు పి.దండు, కోశాధికారి కోటి, వీఆర్ఏలు కోన అప్పారావు, ఎస్.మల్లేష్, ఎం.ప్రసాద్, గాలి అప్పలనరస, పెందుర్తి సింహాచలమ్మ, జి.గుమ్మాలమ్మ, ఇ.నూకరత్నం, గాలి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: వీఆర్ఏలకు కనీస వేతనాలు కింద రూ.26000 ఇవ్వాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు దీక్ష చేప ట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవలు అందిస్తున్న వీఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. వీఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలు రెండు రోజులు కొనసాగుతాయని అనంతరం ఆగస్టు 7, 8 తేదిన కలెక్టర్ ఆఫీస్ ముందు దీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు కొర్ర ముత్తి, మామిడిపల్లి వెంకటరావు, సరోజిని, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - పాయకరావుపేట: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.బాబ్జి, జి.ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని తెలిపారు. దీని కారణంగా విద్యార్థులు విద్యకు దూరమవుతారని తెలిపారు. మధ్యాహ్న భోజనం కొనసాగించాలని, సంక్షేమ హాస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీటీ నూకరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కరుణాకర్, సిద్ధార్థ, సందీప్, నవీన్, దీపిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

బయోమెడికల్ పరిశోధనలకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - మధుర వాడ: ఆధునిక బయోమెడికల్ ఉత్పత్తులను తయారు చేయ డానికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంతో పాటు బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఇసిఇ విభాగం పరిశోధకులు దృష్టిసారించాలని వాటికి ఉజ్వల భవిష్యత్తు ఉందని వాషింగ్టన్ డిసికి చెందిన జార్జి వాషింగ్టన్ యూనివర్సిటీ పరిశోధకుడు డాక్టర్ కార్తిక్‌వి.బులుసు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఇంజనీరింగ్ పరిశోధకులు సహితం వైద్యరంగానికి అవసరమైన ఉపకరణాలను అందించ వచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి. శ్రీనివాస్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌లు డాక్టర్ జె.సరోజిని, డాక్టర్ ఆర్.బానుపవన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - ముంచంగి పుట్టు: మండలంలో గల అన్ని రాజకీయ పార్టీ నాయకులు, బూత్ లెవెల్ అధికారులతో ఎలక్షన్‌కు సంబంధించి తహ శీల్దార్ నర్సమ్మ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈనెల 21 నుండి ఆగస్టు 21వ తేదీ వరకు బూత్ లెవెల్ అధికారులు సర్వే నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్క ఓటరు కార్డుదారుడు ఆధార్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని అన్నారు. కొత్త ఓటర్లుగా నమోదుకు అవగాహన కల్పించాలని అన్నారు. అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్, వివిధ పార్టీల నాయకులు పి.మల్లికార్జున రావు, వి.కొండలరావు, ఎ.తిరుపతిరావు, పి.సత్య నారాయణ, వి.మాధవరావు, వి.నీలకంతం తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - తగరపువలస: భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ నాయకుల నూతన విగ్రహాలను ఆవిష్కరించారు. మహాత్మ గాంధీ, డా.బిఆర్ అంబేద్కర్, అల్లూరి సీతా రామ రాజు, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, సర్వేపల్లి రాదా కృష్ణ విగ్రహాలకు పూలమాలలు వేసి సుమాంజలి ఘటించారు. మహనీయుల పోరాటాలు మరువలేనివన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిని మనం వారి జయంతి, వర్ధంతి రోజుల్లో జ్ఞాపకం చేసుకోవడం కాకుండా వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - అనంతగిరి: వర్షాల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో దోమల నివారణకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలని సబ్ యూనిట్ అధికారి బాబురావును అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. హైరిస్క్ గ్రామాలలో ఫాగింగ్ యంత్రాల ద్వారా నివారణ మందును చల్లించే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల పరిషత్ అకౌంట్స్ అధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి గవిరెడ్డి విరాళం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం అవురువాడ గ్రామంలో శ్రీ సీతారాముల నూతన గుడి నిర్మాణానికి గ్రామ ప్రజల కోరిక మేరకు 50 బస్తాల సిమెంట్‌ను మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు రామానాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సిహెచ్.చక్రవర్తిరాజు, లెక్కల కాసుబాబు, సూర్యనారాయణ రాజు, మజ్జి బాబ్జి, భీమేష్, వడ్డి రాజ్‌కుమార్, అప్పాన నారాయణరావు, కోన భీమేశ్వరరావు, కె.సోమన్నదొర, వలసయ్య, పాము రాంబాబు, నూకరాజు, చెల్లయ్య, అర్జున, భీమరాజు, పాము దేముడమ్మ, జుట్టాడ దేవి, కొండమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై కలెక్టర్ కొరడా

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో తరచూ విధులకు డుమ్మా కొడుతూ, విధుల పట్ల అంకిత భావం లేకుండా నిర్లక్ష్యంగా ఉన్న ఇద్దరు ఎస్.జి.టి ఉపాధ్యాయులపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ కొరడా ఝులిపించారు. పెదబయలు మండలం సంపంగి పుట్టు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్.జి.టి ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కోనాడ విజయ లక్ష్మి, రొంగలి శంకరరావులను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల గడపగడపకూ వెళ్లిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ఆ పాఠశాలలో ఆ ఇద్దరు ఉపాధ్యాయుల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డీఈఓ షలీం బాషాను కలెక్టర్ ఆదేశించారు.

జనసైనికుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - భీమిలి: ఆనందపురం మండలం దిబ్బడి పాలెం గ్రామానికి చెందిన షిణగం సురేష్ అనే జనసైనికుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రస్తుత పరిస్థితుల్లో మంచానికే పరిమితమైన జనసైనికుడికి అండగా భీమిలి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో అలాగే ఆనందపురం మండలంలో ఉన్న జనసైనికుల ఆర్థిక సహాయ సహకారాలతో 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కృష్ణయ్య, చంద్రరావు, గోవింద్, మూర్తి వెంకటరావు, ప్రశాంత్ కుమార్, కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపాలిటీలో నెహ్రూ నగర్ సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ పథకాలు అందాలనే ఉద్దేశంతో "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ ఎస్.రాణి అమ్మాజీ, మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి బోదెపు గోవింద్, ఇన్‌చార్జ్ కమిషనర్ కె.వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, కౌన్సిలర్లు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర పాల్గొన్నారు.

దేవుని మాన్యాలు కాపాడాలి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం కృష్ణా పురం గోశాలలో ఆరు జిల్లాల దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఆయా జిల్లాల్లో ఉన్న దేవాదాయ శాఖ భూముల పరిరక్షణ కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కె.రామచంద్ర మోహన్, ఆర్జేసీ సురేష్ బాబు, విశాఖ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాతలు మాట్లా దారు. ఈ మూడు జిల్లాల్లో ఉన్న ఆయా దేవాలయాల భూ ములు పరిరక్షించే బాధ్యత మనపై ఉందని ఏడీసీ అన్నారు.

ఖాతాదారులకు బీఓబీ మెరుగైన సేవలు

విశాలాంధ్ర - ఆనందపురం: బ్యాంకింగ్ రంగంలో మెరుగైన సేవలు ఖాతాదారులకు అందించి గృహ, వ్యవసాయ, బంగారు ఆభరణాలపై బ్యాంక్ ఆఫ్ బరోడాలో రుణాలు అందిస్తామని బ్యాంక్ మేనేజర్ ఎస్.రామనాయుడు పేర్కొన్నారు. గురువారం వేములవలసలో 116వ బ్యాంక్ ఆఫ్ బరోడా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బ్యాంకులో డిపాజిట్లు చేసిన ఖాతాదారులను అభినందించారు. ముందుగా బీఓబీ వ్యవస్థాపకులు సయాజీ రావ్ గైక్వాడ్ చిత్రపటముకు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మేనేజర్ ధనంజయ, క్యాషియర్ కామేశ్వరరావు, బ్యాంక్ సిబ్బంది, మేక నాగేశ్వర్‌రావు, నాయకులు కోరాడ రాంబాబు, ప్రముఖ వ్యాపారవేత్త చేన్నా వెంకటేష్ పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా ఆక్రమణల తొలగింపు

'జగనన్నకు చెబుదాం'ను అపహాస్యం చేస్తున్న రెవెన్యూ అధికారులు

మరో ఆక్రమణను తొలగించకుండా వదిలేసిన దృశ్యం

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం పెదముసిడివాడ రెవెన్యూలో సర్వేనెంబర్ 122లోని ఆక్రమణల తొలగింపును రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు దులిపేసుకున్నారు. ఈ ఆక్రమణలకు సంబంధించి గండివానిపాలెంలో గత కొన్ని రోజులుగా అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నాలుగు పునాదులు వేయగా అందులో మూడు నిర్మాణాలు జరుపుతున్న క్రమంలో స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు స్పందించక పోవడంతో జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గత నెల 13న రెవెన్యూ సిబ్బంది ఆక్రమణలను తొలగించకుండానే ఆ మూడు నిర్మాణాల మధ్యలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి మమా అనిపించేసారు. అప్పటి నుంచి రెండు వారాలు గప్‌చప్‌గా ఉన్న అక్రమార్కులు ఉన్నట్టుండి హెచ్చరిక బోర్డును పీకివేసి గుట్టుచప్పుడు కాకుండా ఆ అక్రమ నిర్మాణాలను తిరిగి ప్రారంభించారు. అందులో ఒకదానికి రేకులు కూడా బిగించారు. ఈ విషయం ఫిర్యాదు దారులకు తెలియడంతో మరోసారి 1902కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికీ రెవెన్యూ అధికారులు దాగుడు మూతలాడుతూ వస్తున్నారు. దీంతో మరింత ఒత్తిడి పెరగడంతో ఆ మూడింటిలో ఒక షెడ్డును తొలగించి మరో రేకుల షెడ్డును తొలగించకుండా అలాగే వదిలేసారు. పైగా హెచ్చరిక బోర్డును మాయం చేసిన అక్రమార్కులపైనా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మరి హెచ్చరిక బోర్డు పెడతారా అని అడిగితే బోర్డులు కూడా లేవని సమాధానం ఇస్తున్నారు. చివరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1902కు వెళ్లే ఫిర్యాదులను సైతం పక్కదారి పట్టించి ముఖ్యమంత్రి ఆశయానికి ఇక్కడ రెవెన్యూ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. ఇప్పటికైనా పెదముషిడివాడ రెవెన్యూలో జరుగుతున్న ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉన్నత స్థాయి అధికారులు కలుగజేసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

సర్వే నెంబర్ 122లో ఓ ఆక్రమణను తొలగించిన దృశ్యం

విశాఖ అభివృద్ధి పట్ల సీఎం ప్రత్యేక శ్రద్ధ

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖపట్నం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి విడదల రజని వెల్లడించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ, జివిఎంసి, నాడు-నేడు, గడప గడపకు మన ప్రభుత్వం, ఇతర అంశాలపై దృష్టి సారించామని ఆమె తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల అంశాలు గుర్చి ప్రజలకు చేరువ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉండగా అవి కొనసాగుతూనే, ఈ యేడాది నుండి 5 వైద్య కళాశాలను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, కలెక్టర్ మల్లిఖార్జున, నగర మేయర్ జి.హరి వెంకట కుమారి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వేకు రాజకీయ పార్టీలు సహకరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమానికి రాజకీయ పార్టీలన్నీ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. గురువారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించి మాట్లా డారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈనెల 21 తేది నుండి ఆగస్టు 21 తేదీ వరకు 32 రోజులపాటు బీఎల్‌ఓల ద్వారా ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తారన్నారు. ఎన్నికల నామినేషన్లకు 10 రోజుల ముందు వరకు ఓటర్లకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాలో తమ పేరు ఎక్కడ ఉందో తెలుసుకొనుటకు ఓటరు హెల్ప్ లైన్ మొబైల్ యాప్ కాని, జశీవతీం.వఎఱ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్ నందు తనిఖీ చేసుకో వచ్చు న్నారు. ఈ సమావేశంలో డిఆర్వో పి.వెంకటరమణ, సెక్షన్ సూప రింటెండెంట్ లక్ష్మీదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వి.నరసింగ రావు(బిజెపి), బి.శ్రీనివాసరావు (టిడిపి), ఎస్.వి.వి. రామచంద్ర (బిఎస్పి), కే.హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ పార్టీ), ఎన్నికల డిటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డులో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. వడ్లపూడి పెట్రోల్ బంకు వెనుక 13.3 లక్షల వ్యయంతో నీటి సరఫరా పైపులైన్ పనులకు, 19.89 లక్షలతో సిద్ధార్థ నగర్ పంపు హౌస్‌లో సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గాజువాక నియోజకవర్గంలో అన్ని వార్డులు అభివృద్ధి జరుగుతు న్నాయని అలాగే త్వరలోనే 87వ వార్డులో మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన పనులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, జిల్లా కార్యదర్శి బొడ్డ గోవిందా, జిల్లా వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, చిత్రాడ వెంకటరమణ పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న అంగన్‌వాడీ స్థలాన్ని కాపాడండి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఆక్రమణకు గురవుతున్న అంగన్‌వాడీకి కేటాయించిన 5 సెంట్లు స్థలాన్ని కాపాడాలని మండ లంలోని రాజగోపాలపురం గ్రామానికి చెం దిన గుజ్జు గోవిం దరెడ్డి ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు ఫిర్యాదు చేశారు. రాజగోపాలపురం గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గుజ్జు గోవిందరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ప్రత్యేక అధికారి పాలనలో గ్రామంలో 5సెంట్ల స్థలాన్ని అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కేటాయిస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. అయితే ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన ఒకరు కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేసేందుకు సిద్ద పడ్డారని తెలిపారు. అలాగే గ్రామంలో రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని, ఇళ్ల స్థలాలు కోసం చాలా మంది అర్హులు ఉన్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి, సర్పంచ్ యన్నంరెడ్డి లోవరెడ్డి, జగతా శ్రీను, నీలాపు మహేష్‌రెడ్డి, ఇసరపు తాతారావు, ధనిశెట్టి మహేష్, పల్లెల వెం కట్, నీలాపు బాలకృష్ణారెడ్డి, నీలాపు చిరంజీవిరెడ్డి, పిరమాళ్ల రామకృష్ణ, గదుల లోవరాజు, చేపల చంటిబాబు, గుజ్జు విష్ణురెడ్డి, నీలాపు వరప్రసా దరెడ్డి, ఎంపిడిఓ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

షిప్‌యార్డు కార్మికుల సమస్యలపై వినతి



విశాలాంధ్ర - మల్కాపురం: షిప్‌యార్డు కార్మికుల ప్రధాన సమస్యలపై ఢిల్లీలో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ (సిఐటీయు) సమావేశంలో సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తపనసేన్‌కి, సిపిఎం పార్టీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ ఎలారం కరీంకి వినతి అందించారు. షిప్‌యార్డులో వర్క్ ఆర్డర్స్, ఎల్ ఎం సిరీస్ రెగ్యులర్, ఫ్రెష్ ఫైనాన్షియల్ రీ స్ట్రక్చర్ (ఎఫ్‌ఆర్)లపై వినతి అందించారు. కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కమిటీ కో కన్వీనర్ కుమారమాంగళం, షిప్‌యార్డ్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రసాద్, ప్రెసిడెంట్ బిఎస్ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆసుపత్రిలో హెచ్ఐవీ కిట్లు ఎక్కడ...?

సీపీఐ నాయకుల ఆగ్రహం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా ఆసుపత్రిగా పేరుగాంచిన అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌లో అన్ని శస్త్ర చికిత్సలకు ముందుగా వైద్య పరీక్షలు చేసే సిబిసి, హెచ్‌బీఏ 1సి, థైరాయిడ్, హెచ్ఐవి కిట్లు లేక హాస్పటల్లో ఆ పరీక్షలు జరగడంలేదని సీపీఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద రోగులు ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించి వేలకు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆసుపత్రి చైర్మెన్‌గా ఉన్న కలెక్టరుకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేదని అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగితే బడ్జెట్ లేదంటున్నారన్నారు. ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా స్థానిక మంత్రి గాని ఎంపీ గాని ఏపీ వైద్య విధాన పరిషత్ కమిషనర్ గాని స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఆసుపత్రిలో ఈసీజీ పేపర్ కూడా లేక రిపోర్టులను స్మార్ట్‌ఫోన్‌లో తీసుకోమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామ దాస్ అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనమూర్తి

విశాలాంధ్ర - విశాఖ: గంగవరం పోర్టులో సెంట్రల్ గవర్నమెంట్ కనీస వేతనాల జీవోను వెంటనే అమలు చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి డిమాండ్ చేశారు. గత 18 రోజులుగా గంగవరం పోర్టు వద్ద ధర్నా చేస్తున్న కార్మికులకు మద్దతుగా రైల్వే స్టేషన్ ఇన్ గేట్ జంక్షన్ వద్ద గురువారం ఆటో డ్రైవర్లు నిరసన తెలియజేశారు. తొలగించిన నలుగురు ఉద్యోగులను పోర్టు యాజమాన్యం వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్ట్ యాజ మాన్యం కార్మిక చట్టాలు, కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తోందని మండిపడ్డారు. 25 మంది ఉద్యోగులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను రద్దు చేయాలని, కక్ష సాధింపు చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో స్థానిక స్టాండ్ అధ్యక్షులు వై.వెంకట్, రావి కృష్ణ, పి.కనకరాజు, జి.శ్రీను, ఎంఏ ఖాన్, హెచ్ శేఖర్, చిన్న రెడ్డి, శ్రీరామ్ పాల్గొన్నారు.

నేడు విజయవాడలో మహిళల ఆత్మగౌరవ దీక్ష

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విజయవాడలో శుక్రవారం టీడీపీ ఆత్మగౌరవ దీక్షని చేపడుతున్నట్టు తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత తెలిపారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్న నేపథ్యంలో ఆత్మగౌరవ దీక్ష చేస్తున్నామని అన్నారు. దీక్షకు అన్ని పార్టీల నాయకులను మహిళలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. దీక్ష తర్వాత మహిళా ఆత్మగౌరవ పోరాటం చేస్తామని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ఇబ్బంది పడుతున్న మహిళలందరికీ తాము అండగా ఉంటామన్నారు. జగన్మోహన్ రెడ్డి సైకో పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై అత్యాచారాలు, దాడులు విపరీతంగా పెరిగి పోయాయన్నారు. రాష్ట్రం అంతా ప్రశాంతగా ఉందని డిజిపి స్టేట్మెంట్లు ఇవ్వటం శోచనీయమని అన్నారు. డిజిపితో సీఎం జగన్ అబద్ధాలు చెప్పిస్తున్నారని, మహిళలకు హోమ్ మినిస్టర్ పదవులు ఇచ్చారని మేము చాలా సంతోషించామని, ఆ సంతోషం మరుక్షణమే పోయినట్టు చేశారనన్నారు. కానీ మహిళ హోమ్ మినిస్టర్ అయిన తరువాత రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఆత్మగౌరవ దీక్ష గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి పార్లమెంటు కార్యదర్శి గణగళ్ళ సత్య దక్షిణ నియోజక వర్గం అధ్యక్షురాలు కేదారి లక్ష్మి ఈతలపాక సుజాత ఉత్తర నియో జకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు పిలకా శ్రీదేవి బొడ్డేపల్లి డ్డేపల్లి లలిత నక్కా పద్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల చేరికపై దృష్టిసారించాలి

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

విశాలాంధ్ర - కశింకోట: నియోజకవర్గంలో 18 ఏళ్ల నిండిన యువతీ, యువకులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఈ నెల 21 నుండి ఎన్నికల సంఘం పెట్టిన ఓటర్ వెరిఫికేషన్ స్పెషల్ డ్రైవ్‌లో టీడీపీ నాయకులు పాల్గొవాలని కోరారు. ఓటరు వెరిఫికేషన్‌పై ప్రతి బూత్‌లో కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. గురువారం కశింకోట మండలం చింతలపాలెం గ్రామంలో 18ఏళ్లనిండిన వారి కొత్త ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జగన్ రెడ్డి ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలారస్తున్నారన్నారు. ఓటరు జాబితాలో చేరికలు, డెత్, షిఫ్టింగ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మజ్జి నిరంజన్ కుమార్, మజ్జి నానిబాబు, వేగి గోపీకృష్ణ, ఎంపీటీసీ షేక్ దర్గా, ఆనాల తాతీల నాయుడు, మాజీ సర్పంచ్ కర్రి దుర్గి నాయుడు, జెర్రీపోతుల నూకి నాయుడు, పచ్చికుర రాము, కోనా రమణ, సిద్ధిరెడ్డి సూర్యనారాయణ, నైనమ్‌శెట్టి రమణరావు, ఉల్లింగళ రమేశ్, రామరావు, మజ్జి ప్రసాద్, సంతోష్, నానాజీ, నూకరాజు, అప్పలనాయుడు, శ్రీను, కరణం రమణ, మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, రాష్ట్ర రైతు కార్యదర్శి గొంతిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సహకార సంఘం ద్వారా రైతులకు రుణాలు

జిల్లా సహకార సంఘం అధికారి ప్రవీణ

విశాలాంధ్ర - పద్మనాభం: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతులకు, వ్యాపారస్తులకు రుణాలు అందిస్తున్నట్టు జిల్లా సహకార సంఘం అధికారి ప్రవీణ అన్నారు. పద్మనాభం గ్రామ సచివాలయంలో గురువారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సహకార సంస్థ ద్వారా ఒక్కొక్కరికి 50,000 చొప్పున రెండు లక్షల 50 వేల రూపాయలను లోనుగా తీసుకొని వ్యాపార అభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు. తద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా కట్టి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘ డిప్యూటీ రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్, ఉమ్మడి జిల్లాల ఆప్కో ఇన్‌చార్జ్ రాజు, పద్మనాభం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి కనకల కోటేశ్వరరావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మొకర నారాయణరావు, ఉపాధ్యక్షులు మోకర అప్పలనాయుడు, పద్మనాభం జంక్షన్ వర్తక సంఘం అధ్యక్షులు టి.నరసింహనాయుడు, స్థానిక సర్పంచ్ టి.పద్దు, ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు పాల్గొన్నారు.

కోయభాషను జాతీయ భాషగా గుర్తించాలి

నేడు కోయ భాష దినోత్సవం

విశాలాంధ్ర - చింతూరు: కోయ భాషను జాతీయ భాషగా గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. శుక్ర వారం కోయ భాషా దినోత్సవం సందర్భంగా వ్యాసం.

ప్రపంచీకరణ సంస్కృతీకరణలలో మొదలైనప్పటి నుంచి అంతరించిపోతున్న భాషలలో కోయ భాష కూడా ఒకటి. భారత దేశంలో భాషా కుటుంబాలు నాలుగు ఆస్ట్రిక్, ద్రవిడియన్, సినో టిబెటన్, ఇండో యురోపియాన్ రెండవ కుటుంబమైన ద్రవిడియన్ విభాగంలో కోయ భాష చెందుతుంది. యవ్వ (తల్లి) గర్భం నుంచి పుట్టిన లిపి లేని భాష బ్రతికించుకోవడానికి చిన్న ప్రయత్నం కోయ (గొండి) భాషను మాట్లాడే రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా, ఒడిషా ఛత్తీస్గఢ్ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ కర్ణాటక యందు మండలి కాలలో తేడాలు ఉన్న కోయ తెగను (గోండ్, దొర్ల, మురియా, కుయి)గా పిలుస్తారు. నెయ్, ఎడ్జ్, కల్క్, కెల్క్ ఏర్ మొదలగు పదాలు ఒకే విధంగా ఉచ్చ రిస్తారు. ఈ భాషను నాలుగు కోట్ల మంది మాట్లాడుతారు.

భాష పరిరక్షణ ఇందుకు ?

భాష అంటే మనిషి యొక్క సంస్కృతి, అస్తిత్వం, జానం, ఆత్మ గౌరవం, ఆత్మ, మనోభావాలు, అంతర్గత సమాచారం, మనకు రక్షణ గుర్తింపు, హక్కులు వారసత్వ సంప ద నిత్యం పారే నది లాంటిది.

కోయ నిఘంటువు: కోయ భాష నిఘంటును ఆయా రాష్ట్రాల అధికారిక భాషలను లిపి లేని భాషకు అనేక వర్క్ షాప్లు ప్రాణం పోశాయి.

కోయ బాల సాహిత్యం

కోయ బాల సాహిత్యం అంటేనే వినడానికి చదవడానికి ఆశ్చర్యం కలగక మానదు. ఆదివాసి విద్యార్థులు చదువు అంటేనే ఇతర భాషలను నేర్చుకోవడం కష్టమైన పరిస్థితిలో బడి మానివేసే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న తరంలో సాహిత్యం మిడికోస్ వేసోడి, విప్పన్ కథ(పొడుపు కథలు), కోయ భారతి పుస్తకాలు చదువులలో కొత్త ఒర వడిని తీసుకువచ్చాయి. 2000 సంవత్సరంలోనే కోయ త్రోర్ బాట రామన్నపాలెం చింతూరు మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ఆధ్వర్యంలోని బాల సాహిత్యం పురుడు పోసుకుంది. దీనిని కోయ భారతి ప్రారంభించారు. కోయ బాల సాహిత్యం లో పుస్తకాలలో నరక

నరక ఉద్దాన్ నైక్, వాతినా, వాగ్రినా, దింగో, డొంగో, ఎడ్జ్, కుకూ, కూకు, పద్యాలు చాలా అద్భుతంగా ఉన్నాయి. భాష అంటేనే సంస్కృతి, అస్తిత్వం ఆత్మగౌరవం, వారి భాషను భావితరాలకు సజీవంగా అందించాలంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 29, 30, 350 ప్రకారంగా ఆదిమ తెగల జాతులకు భాషా పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన బడ్జెట్ను కేటాయించ డంతోపాటు ప్రభుత్వాలు కోయ భాషా దినోత్సవం అధికారికంగా నిర్వహించినట్లయితే, అంతరిం చిపోతున్న భాషలు మనుగడ సాగించగలుగుతాయి. భూమి, అడివి, నీళ్లు ఆదిమతెగలకు ఎంత ముఖ్యమో వారితో పాటు భాష పరిరక్షించుకోవడం కూడా అంతే కీలకమైన అంశం. భాషా భాషావేత్తలు, ప్రేమికులు, హక్కుల సంఘాలు, రాజకీయ పార్టీలు అన్నీ కూడా ప్రపంచం మేధావులు అంతా కలిసి, భిన్నత్వంలో ఏకత్వంను కాపాడి గౌరవించవలసిన అవసరం చాలా ఉంది.

మృతుని కుటుంబానికి రూ.23.50 లక్షల పరిహారం

విశాలాంధ్ర - పరవాడ: స్మైలెక్స్ ఫార్మా కంపెనీలో విద్యుత్ షాక్తో మృతి చెందిన కార్మికుడు ఎస్.సంతోష్ అలియాజ్ నాగేష్ కుటుంబానికి రూ.23.50 లక్షలు పరిహారం చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. బుధవారం మధ్యాహ్నం కంపెనీలో గ్రైండింగ్ మెషిన్ రిపేరు చేస్తుండగా విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుని బంధువులు, తగరంపూడి గ్రామస్థులు పరిశ్రమ గేటు వద్దకు చేరుకుని యాజమాన్యం తీరుపై ఆందోళన నిర్వహించాయి. బుధవారం సాయంత్రం నుంచి తెల్లవారు రెండు గంటల వరకూ జరిగిన చర్చలు కొలిక్కి వచ్చాయి. మృతుని కుటుంబానికి రూ.23 లక్షలు, దహన ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు చెల్లించేందుకు అంగీకారం కుదిరినట్లు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ చర్చల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, తగరంపూడి సర్పంచ్ యాదిగిరి అప్పారావు, బొద్ధపువానిపాలెం సర్పంచ్ బొద్దపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మైనర్లు ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మైనర్లు ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తప్పవని మాడుగుల ఎస్సై దామోదరనాయుడు ట్రాక్టర్ల యాజమానులను హెచ్చరించారు. బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో మండలంలోని ట్రాక్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పొలాలు దుక్కి దమ్ము చేయిస్తున్నారని, పొలాల్లో దుక్కి దమ్ము చేసిన ట్రాక్టర్లను రోడ్లపై ఇష్టానుసారంగా నడుపుతున్నారన్నారు. ఏ రోడ్లపై చూసిన పొలంలోని బురద మట్టి దర్శనమిస్తుందని, ఆ రోడ్డుపై వాహనాలు నడపాలంటే అతి కష్టంగా ఉందన్నారు. బైకులు ప్రమాదాలకు గురి కాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై తెలిపారు. పొలాలు దున్నే ఆఫ్ వీల్, ఫుల్ విల్ ట్రాక్టర్లు రోడ్లపై బురద మట్టి వేసినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని ఆయనన్నారు.

ప్రజల ఇబ్బందులను పట్టించుకోండి

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రజల ఇబ్బందులపై దృష్టిసారించాలని జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముదు యూజీడీ అధికారులను ఆదేశించారు. పురుషోత్తపురం ఏరియా న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వలన వర్షానికి రోడ్డుపై గుంతలు ఏర్పడి బురదగా మారడంతో అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ముమ్మన స్పందించారు. యూజీడీ అధికారులను వెంటపెట్టుకొని ఆ ప్రాంతంలో పర్యటించిన ముమ్మన రోడ్లు పరిస్థితిని పరిశీలించారు. తక్షణమే రోడ్డుపై పెరుకుపోయిన బురదను క్లియర్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని యూజీడీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూజీడీ అధికారులు డీఈ వరప్రసాద్, ఎఈ కిరణ్, వైసీపీ నాయకులు అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోరాడ చందు యాదవ్, ఆబోతు శ్రీను, రామారావు, సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, బొద్దు దేముదుబాబు, కోలని ప్రతినిధులు రమణమూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జర్రెల కొత్తూరుకు రహదారి, వంతెనలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - జీకే వీధి: మండలంలోని జర్రెల కొత్తూరు గ్రామస్తుల రహదారి, రవాణా సమస్యలు వర్ణణాతీతం. రహదారి, వంతెనల సౌకర్యం లేక వారు ఎదుర్కొంటున్న కష్టాలు అన్నీ ఇన్ని కావు. ఏళ్లు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోక పోవడం మనోవేధనకు గురి చేస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్ర మానికి రెండు సార్లు దరఖాస్తులతో ఫిర్యాదు చెయ్యటం జరిగిందనీ, గత రెండు నెలల క్రితం సంబంధిత అధికారైన జె.ఇ కాంట్రాక్టర్లు ఈ సమస్యను పరిశీ లించారని, రహదారి మంజురైందని, కొద్దిరోజుల్లోనే ప్రారంభిస్తామని చెప్పినా నెలలు గడుస్తున్నా ప్రారంభించలేదన్నారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో కాలువ పొంగి ప్రవహిస్తూ గ్రామానికి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఇప్పటికైనా రహదారి, వంతెన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఇంజరిలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - పెదబయలు: మండలంలో అతి మారుమూల మావోల కంచుకోట ఇంజరి గ్రామ సచివాలయంలో పెదబయలు తహశీల్దార్ సిహెచ్ కృష్ణారావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష నిర్వహించారు. జెడ్పిటిసి కూడా బొంజుబాబు పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంజరిలో 500 మందికి సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఎప్పుడు లేని విధంగా ఈ ప్రభుత్వం హయంలో రోడ్డు సౌకర్యం కల్పించిందని, త్వరలో సెల్ టవర్లను నిర్మించబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, మండల విద్యాశాఖ అధికారి కొమ్ము కృష్ణమూర్తి, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, వైసీపీ రాష్ట్ర నాయకులు గంవరాయి సూరయ్యా, జర్సింగి సూర్యనారాయణ, అప్పారావు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన ఉద్యోగికి సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని కుమారపురం గ్రామంలో టెక్నికల్ అసిస్టెంటుగా ఉత్తమ సేవలు అందించి బదిలీ అయిన మళ్ళ యమునను ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతోపాటు పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, దేవవరపు సూర్యచక్రం, సర్పంచ్ యన్నంరెడ్డి లోవరెడ్డి, ఇనరపు తాతారావు, పిరమాళ్ల రామకృష్ణ, నీలాపు బాలకృష్ణారెడ్డి, నీలాపు చిరంజీవిరెడ్డి, అప్పలరెడ్డి, ప్రసాదరెడ్డి, వై.రాజబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో బోర్లు తొలగించాలి

ఎంఈఓను నిలదీసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని కుమారపురం శివారు రత్నయ్యంపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎటువంటి అనుమతులు లేకుండా వేసిన 8బోర్లను తొలగించాలని గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు ఎంఈఓ కెఎస్గాంధిని నిలదీశారు. గ్రామ ప్రస్తుత సర్పంచ్ పిరమళ్ల గోవిందమ్మ భర్త చంద్రరావు పాఠశాలకు స్థలం దానం చేశారని తెలిపారు. అయితే గ్రామంలో బోర్లు పడడం లేదని గ్రామస్తులు పాఠశాల ఆవరణలో 8బోర్లు కొట్టారని తెలిపారు. బోర్లు కొడుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించాఆరు. వీటిని తొలగించాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఎంఈఓ గాంధీని నిలదీశారు. బోర్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పిరమళ్ల రామకృష్ణ, నీలాపు బాలకృష్ణారెడ్డి, నీలాపు చిరంజీవిరెడ్డి, నీలాపు అప్పలరెడ్డి, చేపల వరహాలు, నీలాపు జనార్ధనరెడ్డి తదితరులు డిమాండ్ చేశారు. ఎంఈఓ గాంధీ మాట్లాడుతూ బోర్లు తొలగించాలని పోలీసులకు కోరామని శాంతి భద్రతల సమస్య వస్తుందని తెలిపారని అన్నారు.

వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం తగదు

విశాలాంధ్ర - జి.మాడుగుల: వాలంటీర్ల వ్యవస్థ సచివాలయం వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేసేందుకే జనసేన అధినేత పవన్ ప్రయత్ని స్తున్నారని పాడేరు నియోజకవర్గ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వినర్ సాగిన లక్ష్మణ్ అన్నారు. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ఎంతో ప్రతిష్టాత్మకంగా మన రాష్ట్రంలో పారదర్శకంగా ముఖ్యమంత్రి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి సంక్షేమ ఫలాలు ఇంటి ముంగిటే చేరవేస్తుంటే పవన్ నోటికి వచ్చినట్టు మాట్లాడడం తగదన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కశింకోట: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు న్యాయమైన కోర్కెల సాధన కోసం ఐక్య పోరాటంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన అవసరం ఉందని అధ్యక్ష, కార్యదర్శులు పూస లోవరాజు, సరిపల్లి శ్రీనివాసరావు తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయం సమీపంలో విఆర్ఎలు నిరసన తెలిపారు. పే స్కేల్ అమలు చేయాలని నామినీలుగా పనిచేసిన వారందరినీ వీఆర్ఏలగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోగాదు గోవిందా, పి.నరసింహమూర్తి, అప్పలరాజు, దుర్గమ్మ, సిహెచ్ రత్నం, రేవతి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రక్షాళన జనసేనతోనే సాధ్యం

విశాలాంధ్ర - జి.మాడుగుల: అవినీతి రాజకీయ ప్రక్షాళన జనసేన పార్టీతోనే సాధ్యమని జనసేన అరకు పార్లమెంట్ పాడేరు జనసేనపార్టీ ఇన్చార్జ్ డా..గంగులయ్య అన్నారు. మండలం వంజరీ పంచాయతీ గొయ్యిగుంట గ్రామస్తుల ఆహ్వానం మేరకు వారితో సమావేశమై మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపు అన్నివర్గాల ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. జనసేనపార్టీ ప్రభుత్వ స్థాపనకు మనవంతు సహకరిద్దామని, మన గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేద్దామని అన్నారు. గ్రామ పెద్దలు చంటిబాబు, లక్ష్మణ్రావు ఆధ్వర్యంలో గొయ్యిగుంట గ్రామస్తులు జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల మండల నాయకులు లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్, అంకిత్, తాంగుల రమేష్, చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు, నాయకులు ఉల్లి సీతారాం, కూడ అబ్బాయి దొర, హరి, శ్రీను, వీరన్న, వెంకటేష్, కొండబాబు, సంతోష్ పాల్గొన్నారు.

అధ్వాన్న రోడ్లతో అవస్థలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వీటిపై ప్రయాణం అంటేనే వాహనదారులు హడలిపోతున్నారు. దీనికి తోడు ఇటీవల కురుస్తున్న వర్షాలకు మరింత దారుణంగా మారుతున్నాయి. ఇందుకు ఉదాహరణగా మాకవరపాలెం మండలంలోని రామన్నపాలెం రహదారి అని చెప్పవచ్చు. ఈ గ్రామ జంక్షన్ నుంచి జి.వెంకటాపురం వెళ్లే రహదారి అధ్వాన్నంగా మారింది. సుమారు రెండు కిలో మీటర్ల పొడవున ఉన్న ఈ రోడ్డు మధ్యలో ఎక్కడికక్కడ గోతులు ఏర్పడ్డాయి. ఫలితంగా రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చెరకు రైతుల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - చోడవరం: గోవాడ సుగర్స్లో చెరకు రైతుల బకాయిలు చెల్లించాలని, మద్దతు ధర టన్నుకు రూ.5,000లు ఇవ్వాలని కోరుతూ ఏ.పి.రైతు సంఘం ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ గేటు వద్ద సభ్య రైతులు గురువారం ఆందోళనకు దిగారు. ఏ.పి.చెరకు రైతుల సంఘం(ఏ.ఐ.కె.ఎస్.అనుబంధం) అధ్యక్షుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ గోవాడ సుగర్స్ను ఆధునీకరించి, క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచాలన్నారు. చెరకు ద్వారా ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన పంచదారతో మనుగడ కష్టమని, విద్యుత్తు, మొలాసిస్, ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ వనరులతో సభ్య రైతులు, కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి అన్నారు. ఈ మేరకు ఫ్యాక్టరీ ఎం.డి. వి.సన్యాసి నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, గండి నాయిన బాబు, బోని దేముళ్లు, పీలా వెంకటరమణ, వి.సూర్యనారాయణ, కె.నరసింహులు, సభ్య రైతులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న నీరు



విశాలాంధ్ర - గొలుగొండ. మండలంలో ఏకైక మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామం ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన పైప్ లైన్లు గత వారం రోజుల నుండి లీకై వృథాగా పోతోంది. ఏఎల్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో లింగంపేట నుండి వచ్చే పైపులైనుకు రంధ్రం ఏర్పడి వృథాగా నీరు పోతుంది. సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి వృథాగా పోతున్న నీటిని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

జీవీఎంసీకి ఏపీ ఐలా రూ.60.95 లక్షలు పన్ను చెల్లింపు

విశాలాంధ్ర - గాజువాక: జీవీఎంసీకి ఆస్తి పన్ను చెల్లింపులో భాగంగా గాజువాకలో గల ఏపీ ఐలా పారిశ్రామిక ఇండస్ట్రియల్ కారిడార్ అధికారుల వద్ద జీవీఎంసీ రెవెన్యూ విభాగం అధికారులు రూ.60.95 లక్షలు పన్ను వసూలు చేసిన చెక్కును గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలానికి గురువారం అందజేశారు. ఆర్వోలు రామనారాయణ, శ్రీకాంత్, 60,61 వార్డుల ఆర్ఐలు సయ్యద్ సుభాన్, రెడ్డి మోహన్, శివలు చెక్కును జెడ్సికి అందజేశారు.

విదేశీ సిగరెట్లు పట్టివేత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జగదాంబ జంక్షన్ సమీ పంలో జపాన్ ప్లాజా,సింగపూర్ ప్లాజా, వెంకటేశ్వర, శ్రీనువాస జనరల్ స్టోర్స్ దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనధికార ఇంపార్టెంట్ సిగరెట్లు అమ్ముతున్న వైనం సోదాల్లో బయటపడ్డాయి. వెంకటేశ్వర, శ్రీనివాస్ జనరల్ గోడౌన్స్ లో భారీగా విదేశీ సిగరెట్స్ పట్టుకున్నారు. 51 విదేశీ సిగరెట్ల, బైగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 27 లక్షల పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. విజిలెన్స్ ఎస్పీ స్వరూపరాణి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.

పేటీఎం బ్యాచ్ను శిక్షించండి

విశాలాంధ్ర - చింతపల్లి: మహిళలపై సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో మెసేజ్లు పెట్టిన పేటీఎం బ్యాచ్లను కఠినంగా శిక్షించాలని తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న వైకాపా ప్రభుత్వం మహిళల పట్ల అసభ్య పదజాలాలతో మెసేజ్లు పెట్టిన పేటీఎం బ్యాచ్ నవగ్రహాలను ఎందుకు శిక్షించడం లేదని ప్రశ్నించారు. ప్రశ్నించే వారిపై కేసులు బనాయించడం, ప్రతిపక్షాల గొంతు నొక్కడమే అధికార వైకాపా యొక్క నైజంగా కనిపిస్తుందన్నారు.

చినుకు పడితే చిత్తడే...

విశాలాంధ్ర - దేవీపట్నం: పక్కనే ఎంపీడీఓ కార్యాలయం, అక్కడే పంచాయితీ కార్యాలయం, అక్కడే స్కూల్, ఎంతోమంది అటూ ఇటూ రాకపోకలు సాగించే ఆ ప్రాంతం రోడ్డుపై కురిసిన వర్షాలకు చిత్తడి చిత్తడిగా మారి ఆ రోడ్డులో నడవాలంటే నరకప్రాయంగా ఉంది. ఇందు కూరుపేట పాత సంత మార్కెట్ ప్రాంతం అది. అదే దారిలో కోరుకొండ మండలంలోని పలు గ్రామాలకు రహదారి మార్గంపై పలువురు రాకపోకలు సాగిస్తుంటారు. చినుకు పడిందంటే చాలు చిత్తడిగా మారుతుంది.

వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర - పెదబయలు: మండలంలో గలగండ పంచాయతీ సిరసపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు సుసాగ్ చిరుధాన్య చెల్లెళ్ల సంఘం టీం లీడర్ డి.డి.నాయుదు ఆధ్వర్యంలో పొలంబడి మేలైన వ్యవసాయ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వరి నాట్లు వేసేముందు బీజామృతంతో నారు శుద్ధి చేయడంపై వివరించారు. అధిక దిగుబడి వచ్చే వ్యవసాయం చేయడం వలన ప్రతిఒక్క రైతు లాభసాటిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలోని భారత రాజ్యంగా నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణలో ప్రహరి నిర్మించేందుకు బుధవారం స్థానిక జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రహరి నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ. 4 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధులతో సీసీ రోడ్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, సీదరి సాంభ, మర్రి చిన్నారావు, డా.వైఎస్ఆర్, టీఎస్ఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తెడబారికి సురేష్ కుమార్, వైస్ సర్పంచ్ గోవింద్, మండల నాయకులు అనిల్, మురళి, వెంకట్, హౌసింగ్ జేఈఈ గౌరిశంకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో శివారు గ్రామాలు

విశాలాంధ్ర - హుకుంపేట: అరకు నియోజవర్గంలో శివరు గ్రామాలు సైతం అభివృద్ధి బాటలో దుసుకుపోతుందని, గతంలో ఎన్నడు లేనివిధంగా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం మండలంలోని తడిగిరి పంచాయితీ బొడ్డపుట్టు, మెరకచింత, ముళ్ళమెట్ట, అల్లంపుట్టు గ్రామాల్లో గడపగడపకూ పర్యటించారు. హుకుంపేట నుంచి కామ య్యపేట, ఆంధ్రా-ఒడిశా సరిహద్దు కామయ్యపేట రోడ్డు పూర్తిగా మరమ్మతులకు గురైందని రోడ్డు మంజురు చేయాలని గిరిజనులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యాక్షుడు గెమ్మెలి కొండ బాబు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు, జేసీయస్ మండల ఇన్చార్జి కే.రామకృష్ణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సివేరి కొండలరావు, సర్పంచ్ పెనుమల రంజిత్, సీదరి సాంభ, ఎంపీటీసీలు పరదాని భీమలింగేశ్వరరావు, నాగరాజు, నాయకులు భూషణ్, పెలమల రమేష్, మర్రి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట "భూ" కుంభకోణంపై లోకాయుక్తలో కేసు నమోదు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: విస్సన్నపేట భూ కుంబకోణంపై జనసేన అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి లోకాయుక్తలో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా దానికి సంబంధించిన విషయాలను వెల్లడించారు. కశింకోట మండలం బయ్యవరం రెవెన్యూ పరిధిలో విస్సన్నపేట గ్రామ శివారు సర్వే నెంబర్ 195/2లో గల 609 ఎకరాల భూమిలో అక్రమంగా నిర్మాణం చేస్తున్న లేఔట్ సంగతి తెలిసిందే. అక్కడ ఉన్న కొండలు తవ్వేసి, గెడ్డలు కప్పేసి, దళితుల అసైడ్ భూములు సైతం కలుపుకుని అడుగడుగునా నిబంధనలు అతిక్రమిస్తూ, పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతున్నా కూడా కేవలం అధికారులు చూస్తూ ఉన్నారు తప్ప ఎటువంటి చర్యలు లేవన్నారు. గతంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్ వేసిన ఆర్.డి.ఓ కమిటీ నివేదిక ఏమైందో తెలీదని, లోకాయుక్త నియమించిన కమిటీ అధికారుల పరిస్థితి కూడా అంతేనని, అనకాపల్లి జిల్లా అధికారులు మాత్రం ఏమి జరిగినా వారికి పట్టనట్లు ఉంటున్నారని అన్నారు. 2023 జనవరి 23న జనసేన పార్టీ ప్రతినిధులు అనకాపల్లి జిల్లా కలెక్టర్కి ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే వారినే ఆధారాలు ఇవ్వాలని విచారణ చేసిన అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవ డానికి మాత్రం వెనుక అడుగు వేస్తున్నారని ఆరోపించారు. దీనికి కారణం కేవలం మంత్రి గుడివాడ ప్రమేయం వలన మాత్రమే అని ఆరో పించారు. మంత్రి ప్రెస్ మీట్ పెట్టి అక్కడ భూ కుంభకోణం జరగ లేదని మాత్రం చెప్పలేక పోతున్నారన్నారు. ఈ మొత్తం అంశాలపై నిజాలు నిగ్గు తేల్చి లోతైన విచారణ చేయాల్సిన అవసరముందని అందుకే లోకాయుక్తలో కేసు వేసామ న్నారు. విస్సన్నపేట భూ కుంభకోణంపై న్యాయ స్థానాలలో కచ్చితంగా సవాల్ చేస్తామని తెలిపారు. అయితే లోకాయుక్త సుమోటివ్గా స్వీకరించిన కేసు గురువారం వాయిదా ఉండగా జిల్లా అధికా రులు ఎవ్వరు హాజరు కాకపోవడం గమనార్హం.

9 కోట్లతో కశింకోటను అభివృద్ధి చేసాం...

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు

విశాలాంధ్ర - కశింకోట : మేజర్ పంచాయతీ కశిం కోటలో గత నాలుగేళ్లలో 9 కోట్లతో గ్రామ అభివృద్ధి చేసానని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు అన్నారు. గురువారం కశింకోట పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో గ్రామాభివృద్ధిపై వివరాలు వెల్లడించారు. గ్రామ వ్యాప్తంగా ఎక్కడా లేని అభివృద్ధి వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగిందని చెప్పారు. కోట్లాది రూపాయలతో పేదలకు నాలుగు విభా గాలలో ఇస్తున్నామని సుమారు పది ఎకరాల స్థలాన్ని నిధులతో కొనుగోలు చేసి నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. 20 వేల ఓటర్లు కలిగిన కశింకోటలో కోటి రూపాయలతో కళ్యాణ మం డపం మరో కోటితో శ్మశాన వాటిక నిర్మిస్తున్నా మని చెప్పారు. 2008లో సర్పంచ్గా ఉన్నప్పుడు ప్రజల సహాయ సహకారాలతో వాటిక నిర్మాణ పనులు ప్రారంభించామని అయితే అప్పుడు తుఫానుకి ప్రహరీ నేలమట్టం అయిందని చెప్పారు. అప్పటినుంచి అసంపూర్తిగా ఉన్న పనులన్నీ ముఖ్య మంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక మంత్రి గుడివాడ అమర్నాథ్ సహాయ సహకారాలతో పూర్తి చేస్తున్నామని తెలియజేశారు. జాతీయ రహదారి నుంచి కనకమహాలక్ష్మి ఆలయం వద్దకు వెళ్లేందుకు 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్డును నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. వెదురుపర్తి నుంచి పెదపాడు వెళ్లే ప్రధాన రహదారిని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - చింతపల్లి: సార్వ త్రిక ఎన్నికలలో తెదేపా విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, పార్టీ పరిశీలకుడు రాజమండ్రి నారాయణలు అన్నారు. స్థానిక గిరిజన ఉద్యోగ భవన్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో పాడేరు నియోజక వర్గ ఇంటిగ్రేటెడ్ శిక్షణ ముగింపు కార్యక్రమం అరకు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా పాదయాత్ర సమయంలో అక్కాచెల్లెమ్మలంటూ ముద్దాడిన జగన్మోహన్ రెడ్డి, అధికారం చేపట్టాక ముఖం చాటేసాడన్నారు. మహిళలపై సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో మేసేజ్లు పెట్టే పేటీఎం బ్యాచ్లపై చర్యలు తీసుకోకుండా ఈ ప్రభుత్వం మెసేజ్లు పెట్టిన నవగ్రహాలను వెనకేసుకు వస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు, జీకే వీధి మండల అధ్యక్షుడు ముక్కలి మహేష్, జడ్పిటిసి మాజీ సభ్యురాలు గంటా నళిని, చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, మైనార్టీ విభాగం నాయకుడు షేక్ ఖాసిం వలి, దూరి రామకృష్ణ, శ్రీధర్, మహిళా నాయకురాళ్ళు సేవా ఈశ్వరమ్మ, నంబారి సత్యవతి, స్వర్ణ, అరడా అచ్చియమ్మ పాల్గొన్నారు.

సమగ్ర ఓటరు సర్వేకు రాజకీయ పార్టీలు సహరించాలి

కలెక్టర్ డా ఎ.మల్లికార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సమగ్ర ఓటరు సర్వే కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు సహరించాలని జిల్లా కలెక్టర్ డా ఏ.మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్రీయ పార్టీల ప్రతినిధులతో కలె క్టరేట్లోని తమ చాంబర్లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 21-7-2023 నుండి 21-8-2023 తేది వరకు 32 రోజులపాటు బియల్ఓల ద్వారా ఇంటి ఇంటికి ఓటరు సర్వే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాలో ఓటర్లను తొలగించడం, చేర్చడం, మార్పు చేయడం వంటివి చేయడం జరుగుతు ందన్నారు. భార్యా, భర్తలు వివిధ పోలింగ్ స్టేషన్లో ఓటరుగా నమోదయి ఉన్న లేదా ఓటర్ల జాబితాలో చేర్చకపోయినా, 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదుకాక పోయిన బియల్ఓ వారి ఇంటిని సందర్శించి నప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసుకొని, ఏమైన సవరణ ఉన్నచో బియల్ఓకు తగు ఫారం ఇచ్చి ఓటరు జాబితాను నవీకరణించడం కోసం సహకరించా లన్నారు. ప్రతి పోలింగ్ స్టేషను కు రాష్ట్రీయ, జాతీయు గుర్తింపు పొందిన పార్టీలు బియల్ఏ లను నియమించుకొని ఓటర్ల జాబితాను సవరించినప్పుడు వారు కూడా బియల్ఓకు సహకరించేటట్టు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు ఎక్కడ ఉందో తెలుసుకొనుటకు ఓటరు హెల్ప్ లైన్ మొబైల్ యాప్ కాని, voters.eci.gov.in వైబ్ సైట్ నందు కాని తనిఖీ చేసుకోవచ్చున్నారు. ఈ సర్వే కార్యక్రమంలో ఇంటింటికీ వచ్చు బియల్ఓల కు ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం పార్టీల ప్రతినిధుల లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, డిఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, పార్టీల ప్రతినిధులు కృష్ణకాంత్ (వైఎస్సార్ సీపి), పాసర్ల ప్రసాద్ (టిడిపి), విజయానంద రెడ్డి (బిజెపి) , సుధాకర్ (కాంగ్రెస్) , బోణి కృష్ణ (బిఎస్పి), డా.శీతల్ మదన్ (ఆమ్ ఆద్మీ పార్టీ) తదితరులు పాల్గొన్నారు.

'భారతీయం' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఈ నెల 26న 'కార్గిల్ విజయ్ దివాస్' పురస్కరించుకొని యాక్మీ స్వచ్ఛంద సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహిస్తున్న భారతీయం కార్గిల్ విజయ్ దివాస్ పోస్టర్‌ను టి.టి.డి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిలతో కలసి జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని ఆవిష్కరించారు. కార్గిల్ అమర వీరులు కోసం యాక్మీ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, యాక్మీ స్వచ్ఛంద సాంస్కృతిక సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యాక్మీ ప్రతాప్, కార్యదర్శి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: భవిష్యత్ తరాలకు విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఆనందపురం సిఐ రామచంద్రరావు పేర్కొన్నారు. మండలంలోని వెల్లంకి సమీపంలో గల రవీంద్ర భారతి గ్లోబల్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ-2023 కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పుస్తకాల నుండి సంపాదించే జ్ఞానాన్ని నిజ జీవితంలో ఉపయోగపడి సంఘంలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందాలన్నారు. మన చరిత్రలో జరిగిన సంఘటనలను, ఆనాటి నాయకులను మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. అనంతరం పాఠశాల నూతన కేబినేట్ను ఏర్పాటు చేసి పాఠశాల ఎస్ పి ఎల్ ,ఏ ఎస్ పి ఎల్, మెంబర్‌లకు బ్యాడ్జీలను తొడిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిన్సిపల్, ఎ.జి.యమ్., ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇప్పించండి

విశాలాంధ్ర - దేవీపట్నం: ఎంతో కాలంగా గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇప్పించాలని కోరుతూ దేవీపట్నం మండలం చిన భీంపల్లి గ్రామ గిరిజనులు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం దేవీపట్నం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత ముప్పై మూడు సంవత్సరాలుగా అదే గ్రామ గిరిజనుల సాగులో ఉన్న భూములను ఇటీవల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు అయిన డి.రావిలంక, బోడిగూడెం, వరగసాని పాడు గ్రామ గిరిజనులకు భూమికి భూమిగా ప్రభుత్వం అందజేయడంతో భూ వివాదం రాజుకుంది. ప్రభుత్వం పట్టాలను నిర్వాసితులకు ఇవ్వగా భూమి గిరిజనుల చేతిలో ఉంది. దీంతో అదే గ్రామ గిరిజనుల సాగులో ఉన్న భూములను తమకే దక్కాలని పోరాటం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి కుంజ దూలయ్య, జిల్లా నాయకులు కత్తుల బాలు రెడ్డి, వల్లాల లచ్చి రెడ్డి, ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర నాయకులు వల్లాల అశోక్, పివైఎల్ నాయకులు కలుగుల మురళీ పాల్గొన్నారు.

నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్‌కు అభినందన

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని నర్సింగ్ విద్యపై విస్తృత అధ్యయనం చేసి స్వదేశానికి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుశీలను సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యాసంస్థల చైర్మన్ ప్రీతం లూక్స్, సంస్థ డైరెక్టర్ పీటర్సన్ లూక్‌లు అభినందించారు. విజయవాడలో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రీతం లూక్స్ మాట్లాడుతూ ఆస్ట్రేలియా, అమెరికా, కెనడా దేశాలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించి, అత్యుత్తమ పరిశోధన పత్రంగా విశిష్ట గుర్తింపును సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య కె.సుశీల మాట్లాడుతూ విదేశాలలో నర్సింగ్ విద్యను అందిస్తున్న విధానం, రోగులతో మెరుగైన సేవలు అందించడంలో అనుసరిస్తున్న పద్ధతులను నిశితంగా పరిశీలించడం జరిగిందన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు లబ్ధి

విశాలాంధ్ర - పద్మనాభం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోనూ 90 శాతం మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షుడు కంటుబోతు రాంబాబు అన్నారు. గురువారం పద్మనాభం మండలంలోని స్థానిక గంధవరం, కొవ్వాడ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించగా ఎంపీపీ పాల్గొన్నారు. నవరత్నాల పేరుతో ఇప్పటికే పంపిణీ చేసిన నగదుతో ప్రజలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, పద్మనాభం మండల ఎండిఓ ఎం.విజయ్ కుమార్, తహశీల్దార్ శ్రీవల్లి, గంధవరం, సర్పంచ్ జీవీకేకే మురళి రాజు, ఎంపీటీసీ బైరాజు రమణ రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు పల్లి గోవిందు, కొవ్వాడ పంచాయతీ సర్పంచ్ పొన్నకాయల రత్నం, సచివాలయ కార్యదర్శి అప్పలరాజు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వీఆర్పీ వంకల సత్యం, ఇతర అధికారులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వీఎమ్మార్డీఏలో ఏఓల బదిలీలు

విశాలాంధ్ర - విశాఖ: వీఎమ్మార్డీఏలో పలువురు పరిపాలన అధికారులను బదిలీ చేశారు. గత రెండు వారాలుగా చేస్తున్న కసరత్తు కులిక్కి రావడంతో బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. బి సెక్షన్‌కి ఎస్‌టి లక్ష్మీ నారాయణ, అర్బన్ ఫారెస్ట్రీ విభాగానికి ఏ.ఆండాళు ,, ఎఫ్ సెక్షన్‌కి ఎం.కార్తీక, ఎస్టాబ్లిష్మెంట్ విభాగానికి ఎస్.నాగభూషణం, రెవిన్యూ విభాగానికి సిహెచ్. వెంకటేశ్వరరావు (ఈ స్టేట్ విభాగానికి ఇన్చార్జిగా కొనసాగుతారు), అకౌంట్స్ ఏఓ - 2గా ఆర్.దేవిలను బదిలీ చేశారు. ప్రమోషన్లు పొందిన వారిలో బి శిరీషను ఇంజనీరింగ్ విభాగం ఏవో - 1గా, రాజశేఖర్‌ను ప్లానింగ్ విభాగం ఏఓ - 1గా, జీవి రమణారావును ప్లానింగ్ విభాగం ఏవో-2గా, పద్మావతిని ఇంజనీరింగ్ విభాగం ఏఓ-2గా, విజయలక్ష్మిని జి సెక్షన్ ఏఓగా నియమించారు.

ఓటర్ల పరిశీలనలో బూత్ ఏజెంట్లు పాల్గొనాలి

విశాలాంధ్ర - కోటవురట్ల: గ్రామాల్లో చేపట్టే ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమంలో బిఎల్ఓ లతోపాటు బూతు ఏజెంట్లు పాల్గొని ఓటరు లిస్ట్ పరిశీలన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని మండల టీడీపీ అధ్యక్షులు జానకి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో టీడీపీ బూత్ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో ఓటర్ లిస్టు పరిశీలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బూత్ ఏజెంటు వారి పరిధిలో ఉన్న ఓటరు లిస్ట్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటరు లిస్ట్ పరిశీలనకు వచ్చే బిఎల్ఓతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల లిస్టు పరిశీలన పక్కాగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వేచ లపు జనార్ధన్, లింగం నాయుడు, పీవీ సూర్యరావు, గురయ్య దొర, తిరుమలరావు, సుంకర బాబ్జి, చంటి పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పాఠశాలలో అక్షరాభ్యాస మహోత్సవం

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక రవీంద్ర భారతి స్కూల్‌లో నర్సరీ చదువుతున్న పిల్లలకు పాఠశాల యాజమాన్యం గురువారం అక్షరాభ్యాస మహోత్సవం జరిపించారు. వేద పండితుల సమక్షంలో చిన్నారులకు వారి తల్లిదండ్రుల చేతుల మీదగా ఓనమాలు వ్రాయించి ఆశీర్వదించారు. తమ పిల్లలకు పాఠశాల ఆవరణలోనే ఈ మహత్తర కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని వేడుకలో పాల్గొన్న తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏజీ ఎం మూర్తి, ప్రిన్సిపాల్ జగదీష్ చిన్నారులను ఆశీర్వదిస్తూ వారు తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌ఛార్జి వెంకటేష్, జీఎం రమ్య, డిఐ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా కేడీపేట ఆర్టీసీ కాంప్లెక్స్

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ అంతా చిరుజల్లులతో బురదమయంగా మారడంతో ఇక్కడికి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై సంబంధిత ఆర్టీసీ అధికారులకు ఈ ప్రాంత ప్రజలు అనేకసార్లు వినతి పత్రాలు అందించినా ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బస్సు ఎక్కడానికి కూడా వీలు లేకుండా ఉండడంతో రోడ్డుపై ఉన్న ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేయవలసిన దయనీయ పరిస్థితి ప్రయాణికులకు ఎదురవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ అంతా బురదమయం కాకుండా సిమెంట్తో ర్యాంపు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

జి.ఎస్టీ, బీమా సుగమ్‌లను రద్దు చేయాలి

విశాలాంధ్ర - చోడవరం: జీవిత భీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేయాలని, బోనస్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఏజెంట్లు ఆర్గనైజేషన్ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎల్.ఐ.సి. కార్యాలయం వద్ద ఏజెంట్లు గురువారం నిరసనకు దిగారు. ఎల్.ఐ.సి. డివిజన్ అధ్యక్షుడు ఎం.నాగరాజు మాట్లాడుతూ భీమా సుగమ్‌ను ప్రవేశ పెట్ట వద్దని, ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్, మెడి క్లెయిమ్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజంట్లు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.శంకరరావు, జి.నర్సిబాబు, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, చండీశ్వర రావు, ఏజెంట్లు పాల్గొన్నారు.

నాయకత్వ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: నాయకత్వ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ అన్నారు. శ్రీప్రకాష్‌లో ఏర్పాటు చేసిన స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ కెప్టెన్‌ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో బాధ్యతాయుతంగా పనిచేస్తే వారి భవిష్యత్తులో ఎవరికి జవాబుదారీగా ఉండనవసరం లేదన్నారు. హృదయ పూర్వకంగా నిజాయితీగా కష్టపడితే అనుకున్న స్థాయికి చేరుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంవివిఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అవర్ణ, హెచ్‌ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెంచురీ క్లబ్ భవన పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: బీచ్ రోడ్‌లోని సెంచరీ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. క్లబ్ ఆవరణలో కోటిన్నర రూపాయలతో పున:నిర్మించే భవనానికి అమర్నాథ్ గురువారం శంకుస్థాపన చేశారు. క్లబ్ కమిటీ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. క్లబ్‌లో ఉన్న ప్రస్తుత డైనింగ్ హాల్‌ను నూతనంగా నిర్మించనున్న భవనంలోకి మార్చనున్నారు. ఈ సందర్భంగా క్లబ్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ క్లబ్‌కు సుమారు 90 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పారు. ఈ క్లబ్ నిర్వహణ కోసం కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ పూర్వ అధ్యక్షులు దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ అత్యంత పురాతనమైన ఈ క్లబ్ కు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని మంత్రి అమర్నాథ్‌ని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ క్లబ్ కమిటీ అభ్యర్థనను ముఖ్యమంత్రితో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వర్షాలకు తెగిన వంతెన

విశాలాంధ్ర - జి.మాడుగుల: రెండు రోజులుగా మండలంలోని పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మారుమూలకు రహదారి కోసం నిర్మిస్తున్న మట్టి వంతెనలు కొట్టుకుపోతున్నాయి. మండలంలోని బొయితిలి పంచాయతీ నుండి చీకు పనస, జక్కొం, ఇంజెరి వైపు వెళ్లడానికి ఇటీవల నిర్మించిన మట్టి వంతెన మంగళవారం, బుధవారం కురిసిన వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో ఆయా ప్రాంతాలకు మండల కేంద్రంకు, పంచాయతీ కేంద్రానికి సంబంధాలు తెగిపోయాయి. సుమారు ఐదు పంచాయతీల ప్రజలకు నిత్యం అవసరమయ్యే ఈ రహదారి వంతెన తెగిపోవడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పరవాడ: వీఆర్‌ఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి ఎం.సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు గురువారం నిరసన ధర్నా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమసమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న వీఆర్‌ఏల పోస్టులను నామినీలతో నింపాలన్నారు. గ్రాడ్యుటి ఎస్సార్ సమస్యల పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రావాడ శంకర్, శేఖర్, వై.బాబురావు, రాము, అప్పల నరసమ్మ, సన్యాసిరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: గ్రామ రెవెన్యూ సహాయకులకు డి.ఏ.తో కూడిన వేతనం అమలు చేయాలని, నామినీలుగా చేస్తున్న వారిని వి.ఆర్.ఏ. గా నియమించాలని కోరుతూ చోడవరం తహశీల్దారు కార్యాలయం వద్ద వి.ఆర్.ఏ.లు గురువారం నిరసన దీక్షలకు దిగారు. ఈ దీక్ష శిబిరంలో వారి యొక్క ప్రధాన డిమాండ్లు పే స్కేల్ అమలు, నామినీలు గా పనిచేస్తున్న వారందరినీ వీఆర్‌ఏలు గా నియమించాలన్నారు. అర్హులకు వి.ఆర్.ఓ, అటెండర్, వాచ్ మెన్ ప్రమోషన్స్ ఇవ్వాలని తెలిపారు. డిఏ తో కూడిన వేతనం అమలు చేయాలని తెలిపారు.

నేడు ఉద్యోగుల గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమం శుక్రవారం ఉదయం గం.10 నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉదయం గం.10 నుండి గం. 11 వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ గ్రీవెన్స్‌లో ఉద్యోగులు వ్యక్తిగత ఫిర్యాదులతో సహా ఏ రకమైన సమస్యలైనా సమర్పించవచ్చు అన్నారు. అన్ని ఫిర్యాదులు జెకెసి (జగనన్నకు చెబుదాం) పోర్టల్లో ప్రత్యేక ఐడిలతో నమోదు చేయబడతాయన్నారు.

వరదలు తగ్గిన తర్వాత నారుమడులు పోయాలి

విశాలాంధ్ర - చింతూరు: మండలంలోని శబరి నది ముంపు గ్రామాల్లో నారుమడులు వర్షాలు వరదలు తగ్గిన తర్వాతే పోసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు రైతులకు సూచించారు. వరదలు కారణంగా పొలంబడులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం చింతూరు మండలంలోని పేగ గ్రామాన్ని సందర్శించి నారుమడులను పర్యవేక్షించారు. ప్రభుత్వం నిషేధించిన ఎం.టీ.యు. 1001,1121 వరి పంటలను ఎవరు సేద్యం చేయకూడదని తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన రైతులకు సరఫరా చేసిన ఎం టియు 1121(శ్రీధృతి) విత్తనాలు 2000 క్వింటాళ్లు సరఫరా చేసిందని ఆ విత్తనాలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు చందు, వినోద్, రవి పాల్గొన్నారు.

చోద్యం పీఏసీఎస్ ద్వారా రెండు కోట్లు టర్నోవర్

విశాలాంధ్ర - గొలుగొండ: గత సంవత్సరం చోద్యం సొసైటీ నుండి రెండు కోట్ల రూపాయలు టర్నోవర్ బ్యాంకు ద్వారా జరిగినట్టు పీఏసీఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత మార్చి నాటికి రెండు కోట్ల టర్నోవర్లో పూర్తిస్థాయి లోన్ రికవరీ జరిగినట్లు తద్వారా సొసైటీకి 18 లక్షల రూపాయలు వడ్డీల రూపంలో ఆదాయం వచ్చిందన్నారు. అలాగే ఈ ఏడాది మరో కోటి రూపాయలు రైతులకు రుణాలుగా(ఎస్ టి ఇతర) అందించేందుకు ప్రతిపాదనలు పెట్టామన్నారు. ప్రస్తుతం సెక్రటరీగా పని చేస్తున్న రాజు పదవి కాలం గత నెల 30తో ముగిసిందని, ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సొసైటీ సెక్రటరీ రాజుకు మరో రెండు ఏళ్ళు సర్వీస్ పొడిగించినట్లు కూడా తెలిపారు. సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు పెద్దిరాజు, డైరెక్టర్లు కసర రాజు, బాబురావు, గండేం అచ్చియమ్మలను సిబ్బంది సన్మానించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆనందపురం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్- 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆనందపురం మండలంలో వెల్లంకి 33/11కేవీ సబ్ స్టేషన్ మెయింటినెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బొడ్డపాలెం, గారిపేట, ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆనందపురం ఎలక్ట్రికల్ ఏఈ సురేష్ కుమార్ తెలిపారు.

గంజాయి రహిత జిల్లాగా అల్లూరి జిల్లా: ఎస్పీ

విశాలాంధ్ర - సీలేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే మారుమూల ప్రాంతాల గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడానికి అవసరమైన విత్తనాలను, పండ్ల మొక్కలను ఈ ఏడాది కూడా పంపిణీ చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. సీలేరు పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ఏడాది జిల్లాలో గంజాయి తోటలను స్వచ్ఛంధంగా ధ్వంసం చేసిన రైతులకు ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సాహం కలిగించేందుకుగాను జిల్లా వ్యాప్తంగా 7500 ఎకరాల్లో రాజుమా, సిల్వర్‌ఓక్ వంటి విత్తనాలు, మొక్కలను తదితర వాటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే తరహాలో ఈ ఏడాది కూడా గిరిజన రైతులకు విత్తనాలు, పండ్ల మొక్కల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ ఏడాది ఇప్పటికే జికేవీధి, దారకొండలో విత్తనాలు, మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మిగతా గ్రామాలకు కూడా పంపిణీ చేస్తామన్నారు. గతంలో పోల్చి చూసుకుంటే జికేవీధి మండలంలో చాలా వరకు గంజాయి తగ్గిందని, ఎక్కడైనా ఒకటి, రెండు చోట్ల గంజాయి సాగు ఉన్నా వాటిని గుర్తించి అక్కడ కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి మళ్లించడానికి చర్యలు చేపడుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి అడిషనల్ ఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్, జికేవీధి సిఐ జి.అశోక్‌కుమార్, సీలేరు ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో సామూహిక అక్షరాభ్యాసం

విశాలాంధ్ర - పెందుర్తి: సుజాతనగర్ రవీంద్ర భారతి పాఠశాలలో ఆ సంస్థల జనరల్ మేనేజర్ రమ్య ఆధ్వర్యంలో సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కార్యక్రమం ఆహ్వాన పత్రికలు ముద్రించి, పంచి చిన్నారులతో పాటు తల్లిదండ్రులను ఆహ్వానించే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా చిన్నారులతో గణపతి పూజ నిర్వహించి, సరస్వతి దేవికి విశిష్ట పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి విశేష పూజలతో పాటు పండితుల మంత్రోచ్ఛరణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులకు భక్తి శ్రద్ధలతో అక్షరా భ్యాసం చేయించారు.

సంస్కృతి సాంప్రదాయాలకు మా యాజమాన్యం ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని జనరల్ మేనేజర్ రమ్య తెలిపారు, ప్రతి విద్యా మందిరం సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఉండాలని, విద్యార్థులు-ఏకాగ్రత అనే అంశంపై పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప వివరించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి పాఠశాల ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - అనంతగిరి: గ్రామ సువరిపాలనలో భాగంగా సచివాల వ్యవస్థను స్థాపించి ప్రజల చెంతకు పాలను తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ప్రజలకు మరింత చేరువుగా చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించారని ఎంపీపీ శెట్టి నీలవేణి వ్యాఖ్యానించారు. మండలంలోని పెద్ద బిడ్డ సచివాలయ పరిధిలో ఎంపీడీవో ఏవివి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందంతో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి సూర్యలక్ష్మితో కలిసి ఎంపీపీ శెట్టి నీలవేణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కరోనా వంటి కష్ట కాలంలోనూ సంక్షేమ ఫలాలు అందిస్తూ ఓ పక్క అభివృద్ధి పనులను చేపడుతున్న ప్రభుత్వానికి అండగా ప్రజలు ఎల్లవేళలా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాలెపు పెంటమ్మ, ఎంపీటీసీ జయశ్రీ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు రేగబోయిన స్వామి, వైసీపీ నాయకులు ప్రసాద్, శ్రీను, స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు కృష్ణబాబు, బుజ్జిబాబు, సిడిపిఓ సంతోషి, ఏపీఎం సూర్యారావు, ఆర్ఐ నల్లన్న, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి పాల్గొన్నారు.

బెస్ట్ ఆగ్రోలైఫ్ నుంచి మూడు నూతన ఫార్ములేషన్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలోని అగ్రశ్రేణి వ్యవసాయ ఇన్‌పుట్‌ల ఉత్పత్తిదారులలో ఒకటైన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ పైరోక్సాసల్ఫోన్ 85 శాతం డబ్ల్యు జీ, మరో మూడు కీలక సాంకేతికతలను దేశీయంగా ఉత్పత్తి చేసేందుకు రిజిస్ట్రేషన్ మంజూరు చేయబడిందని పేర్కొంది. తమ 447వ సమావేశంలో, సెంట్రల్ ఇన్‌సెక్టిసైడ్స్ బోర్డ్ రిజిస్ట్రేషన్ కమిటీ సెక్షన్ 9(3) ఎఫ్ఐఎంవీ ఎస్.ఎఫ్ఐటీ ప్రకారం దేశీయంగా పైరోక్సాసల్ఫోన్ 85 శాతం డబ్ల్యుజీ తయారు చేయడానికి బీఏఎల్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థల్లో ఒకటైన సీడ్లింగ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుమతి ఇచ్చింది. ఈ కొత్త రిజిస్ట్రేషన్‌తో బీఏఎల్ భారతదేశంలో ఏఐ, పైరోక్సాసల్ఫోన్ సూత్రీకరణలు రెండింటినీ ఉత్పత్తి చేసిన మొదటి, ఏకైక వ్యవసాయ రసాయన సంస్థగా అవతరించింది. ఈ ఉత్పత్తిని ఈ సంవత్సరం అక్టోబర్‌లో విడుదల చేస్తామని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

25న విశాఖలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గురుగ్రామ్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న యూనివెక్స్ పర్ట్స్, విదేశాలలో నిపుణులు అనుభవజ్ఞులైన అధ్యయన సంస్థ, ఈ రోజు 'గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2023'ని ప్రారంభించినట్లు ప్రకటించింది. హైదరాబాద్, అహ్మదాబాద్, కొచ్చి, విశాఖపట్నం, విజయవాడలలో గ్లోబల్ ఫెయిర్ నిర్వహించబడుతుంది. విదేశీ విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలలలో ప్రవేశం కోరుకునే గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు విదేశాలలో అగ్రశ్రేణి అధ్యయన అవకాశాలను ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమం జూలై 25న నగరంలోని హోటల్ ఫార్చ్యూన్ ఇన్ శ్రీ కన్యలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు జరగనుంది. యూఎస్ఏ, ఆస్ట్రేలియా, యూకే, కెనడా, దుబాయ్, జర్మనీ మరియు మరిన్ని వంటి 60 కి పైగా విశిష్ట విశ్వవిద్యాలయాలు మరియు 10 కి పైగా అధ్యయన గమ్యస్థానాల ఆకట్టుకునే లైవ్‌తోటీ ఇంటరాక్టివ్ స్టడీ-విదేశీ సెషన్‌లు జరుగుతాయని యూనివెక్స్‌పర్ట్స్ ప్రతినిధులు వెల్లడించారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూణెం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చొక్కనపల్లి, శ్రీరామ గిరి గ్రామాలను సందర్శించిన ఆ పార్టీ బృందం చొక్కనపల్లి గ్రామంలో వరదాలు లేక స్థానిక గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని వరద ముంపు నుంచి గుట్టలపై తాటాకు పాకలు తయారు చేసుకుంటున్నారని వారన్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గోదావరి వరదలు రావచ్చు కాబట్టి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిర్వాసితులకి పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి, భారీ వర్షాలకు వస్తున్న వరద పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌కి నష్టపోతున్న గిరిజనులకు ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు పంకు సత్తిబాబు, తోడం రాజులు, గొంది దారయ్య, సోడి మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తాం

విశాలాంధ్ర-యలమంచిలి: ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తామని జనసేన పార్టీ అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ అన్నారు. గురువారం యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 7, 8వ వార్డుల్లో పార్టీ ఆదేశాల మేరకు జనవాణి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యవసర సరుకులు ధరలు ఆకాశం అంటుంది అన్నారు. అభివృద్ధి పనులు కుంటి పడ్డాయన్నారు. ప్రజలు పడుతున్న సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కారానికి జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీను, కోఠారు నరేశ్, గుర్రాల శేఖర్,లాలం సోమునాయుడు, పైల రామునాయుడు, చిట్టిబాబు, వీర మహిళ సుందరపు సత్యవతి, కొలగాని భాస్కర్, బొద్దపు గణేష్, చోటా, , జాగారపు కేశవ,జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.